# సత్యవాక్కు

## THE WORD OF TRUTH



క్రైస్తవ మాస పత్రిక

# కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్

ఏటేటా నిర్వహించుచున్న

# గొప్ప బైబిలు సెమినార్

## 1992 డిశంబరు 7 నుండి 13 వరకు

ఉపన్యాసకులు: Bro. జె.బి. ట్రోటర్, కేటవున్, U.S.A.
Bro. పెర్రి కోతమ్, U.S.A.
Bro. జాన్ ఫోర్డ్, U.S.A.
మరియు తదితర స్వదేశ విదేశ సహోదరులు.
ప్రతిరోజు ఉదయం 10 గం||లకు, మధ్యాహ్నం
3 గం||లకు మరియు సాయంత్రం 7 గం||లకు.

స్థలం: క్రీస్తు సంఘము - సత్యవాణి కార్యాలయము
(బెయిలీ బిల్డింగ్)
సాంబమూర్తి వీధి
పశువుల ఆసుపత్రి దగ్గర
రామారావు పేట, కాకినాడ - 4

మీరు రండి. మీతో మీ బంధువులను మిత్రులను తీసికొని రండి. మీ సంఘ సభ్యులను తీసికొని రండి. వచ్చే వారందరికీ ఉచిత భోజన, వసతి సౌకర్యము లున్నవి. అందరూ వచ్చి బైబిలు సత్యాలను గ్రహించండి. ఈ గొప్ప ఆత్మీయ విందు, సహవాసములను మాతో పంచుకొనండి. మీ కిదే మా ఆహ్వానం. వివరాలకు ఈ దిగువ సంప్రదించండి:

Director
Kakinada School of Preaching
Seshagiri Rao St., Kakinada - 533 004
Ph: 0884 - 74882

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

P.O. Box 80, KAKINADA, A.P. 533001

Phone : 0884-73722

Editor : J.C. CHOATE

Managing Editor : JOSHUA GOOTAM

Pleading for Restoration of First Century Christianity

సంపుటి 13 | నవంబరు 1992 | సంచిక 4

# సంపాదకీయము

## శక్తివంతమైన మాట

## (The Powerful Word)

శక్తి! అమితముగా ఆశించబడేది; కొంతమంది దీనిని పొందుటకు ఏమైనా చేయుదురు. కొంతమంది దీనిని దూషింతురు; కొంతమంది దీనిని మంచికొరకు ఉపయోగింతురు. ఇది అనేక రూపములలో, ఆకారములలో, పరిమాణములలో ఉండును.

ప్రజలు లోబడునట్లు యుద్ధోపకరణములు వారిని బలవంతము చేయును, కాని వారి హృదయాంతరంగమునకు వ్యతిరేకముగ అట్లు చేయుదురు. అటువంటి ఆయుధములు శరీరమును నాశనము చేయవచ్చును గాని ఆత్మను నశింపచేయలేవు.

హృదయమును మార్చగల శక్తి దేవుని మాటలయందు మాత్రమే కనుగొనగలము. చాల కాలము క్రిందటనే రాజైన దావీదు

శాశ్వతములైన ఈమాటలు వ్రాసెను: "యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యదార్థమైనది, అది ప్రాణమును తెప్పరిల్ల జేయును; యెహోవా శాసనము నమ్మదగినది, అది బుద్ధిహీనులకు జ్ఞానము పుట్టించును. యెహోవా ఉపదేశములు న్యాయమైనవి, అవి హృదయమును సంతోషపరచును. యెహోవా యేర్పరచిన ధర్మము నిర్మలమైనది. అది కన్నులకు వెలుగిచ్చును. యెహోవా యందైన భయము పవిత్రమైనది, అది నిత్యము నిలుచును. యెహోవా న్యాయవిధులు సత్యమైనవి, అవి కేవలము న్యాయమైనవి. అవి బంగారుకంటెను, విస్తారమైన మేలిమి బంగారు కంటెను కోరదగినవి. తేనెకంటెను, జుంటితేనె ధారలకంటెను మధురమైనవి. వాటి వలన నీ సేవకుడు హెచ్చరిక నొందును. వాటిని గైకొనుట వలన గొప్ప లాభము కలుగును" (కీర్త 19:7-11).

సువార్తలలో యేసు చెప్పిన మాటలను వినగలము, ఆయన చేసిన అద్భుత కార్యములను చూడగలము. ప్రజలు ఆయన బోధను గూర్చి ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె కాక అధికారము గల వానివలె వారికి బోధించెను (మత్తయి 7:29). ఆయన చెప్పు మాటలలో, అవి చెప్పబడు విధానములో ప్రత్యేకత ఉన్నది. అయినప్పటికిని కొంత కాలము వరకు ఆయన మాటలలో గల శక్తిని ప్రజలు తెలుసుకొనలేక పోయిరి. అపొస్తలుల కార్యముల గ్రంథముద్వారా దేవుని మాటలు మహిమ పరచబడుటను మనము చూచుటకు ప్రారంభింతుము. ఈ మాటలు మానవుల జీవితములను మార్చునట్టియు, చరిత్రనే మార్చగలిగినట్టియునైన శక్తి గలవి.

## ఒప్పుకొన చేయుటకు సువార్తకు శక్తి గలదు

ఆయన వెళ్ళిన తరువాత శిష్యులను సర్వసత్యములోనికి నడిపించునట్లు మరియొకనిని వారియొద్దకు పంపుదునని వాగ్దానము చేసెను.

"ఆయన వచ్చి, పాపమును గూర్చియు, నీతిని గూర్చియు, తీర్పును గూర్చియు లోకమును ఒప్పుకొన జేయును" (యోహాను 16 : 8). సంఘము ప్రారంభించబడి నప్పటి నుండియు ఇది జరుగుచున్నట్లు మనము చూడగలము. యేసును సిలువవేయుటను గూర్చి పేతురు చెప్పిన ఉద్రేకపూరితమైన వర్తమానమును వినిన ప్రజలందరు హృదయములో నొచ్చుకొని క్షమాపణ కొరకు వేడుకొనిరి. యేసును సిలువ వేయుమని ప్రజలందరు అరచినట్లు పేతురు వారికి తరచుగా జ్ఞాపకము చేయుచుండెను (అ.కా. 2 : 22-37; 3 : 12-19; 4 : 9-12).

ఒప్పుకోలు చాల అవసరము. దేవునికి విరోధముగ పాపము చేయకుండునట్లు దేవుడు తనను చూచుచున్నాడని పాపి తెలుసుకొనవలెను. ఒప్పుకోలు లేనిదే మార్పు ఉండదు. తార్సువాడైన సౌలు ప్రభువు యొక్క శిష్యులను బెదరించి, హత్య చేయుటద్వారా ఆయనను హింసించితినని గ్రహించినపుడు అతడు తన హృదయములో కష్టముగా బాధపడెను. అతడు మార్పు చెందిన తరువాత ఇతరుల యొక్క పాపములను గూర్చి గద్దించుచు వారిని సరియైన మార్గమునకు నడిపించెను. యావ్వనస్థుడైన తిమోతికి పౌలు ఈ విధముగ జ్ఞాపించెను. "వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాస పడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధి చెప్పుము" (2 తిమో 4 : 2).

మనము చేయు మన స్వంత పనులనుబట్టి మనము పొందబోయే ఫలితము లేమిటో యనే గ్రహింపును కలిగి యుండవలెను. ప్రతివారు వారి బాధ్యతలను వారే భరించుకొనవలెను. "ప్రతివాడును తన బరువును తానే భరించుకొనవలెనుగదా! (గలతి 6 : 5; రోమా 14 : 12). దేవుని యెదుట మనలను మనము తగ్గించుకొనవలెను. పిమ్మట ప్రతిక్రియ కలుగ జేయునట్లు సువార్తకు యింకను శక్తి గలదు.

# మార్పు కలుగజేయునట్లు సువార్తకు శక్తి గలదు

మార్పు చెందినపుడు మన మనసు, భావము, పరిచర్య మారును. మన జీవిత విధానము మార్చబడును. కొంతమంది మార్పు కొరకు బాధ్యత అంతయూ దేవునిపైననే పెట్టుదురు. కాని మానవులకు కూడ బాధ్యత గలదు. వారి యిష్టమునకు వ్యతిరేకముగా దేవుడు ఎవరిలోను మార్పును కలుగచేయడు. మనలను మనము దేవునికి సమర్పించుకొని ఆయన స్వరూపములోనికి మార్చబడుటకు మనము యిష్టము కలిగియుండవలెను. "ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను" (రోమా 8 : 16; కొలస్సి 8 : 10).

నా జీవితమును మార్చు పట్టి శక్తి దేవుని మాటయందు గలదు. యూదులను, అన్యులను క్రైస్తవులుగా మార్చుటకు పేతురు, పౌలు యేసుని బోధించిరి వారు దేవుని వాక్యమును బోధించిరి. ఈ వర్తమానము మాత్రమే జీవితములను మార్చి దేవునితో సరియైన సంబంధమును కలిగించును. పౌలు రోమాలోనున్న సంఘమునకు ఈ విధముగా వ్రాయుచున్నాడు: "సువార్తనుగూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికి, మొదట యూదునకు, గ్రీసు దేశస్థునికి కూడ రక్షణ కలుగచేయుటకు అది దేవుని శక్తియై యున్నది" (రోమా 1 : 16).

దేవుని మాట వేలకొలదిని మార్చగలదు (అ.కా. 2). అది ఒక మాంత్రికుని పరిశుద్ధునిగా మార్చగలదు (అ.కా. 8). రోమా సైనికుని క్రైస్తవునిగా మార్చెను. (అ.కా. 10). ప్రజలను బాధించువాని

క్రీస్తుప్రభువు కొరకు బాధ ననుభవించుటకు యిష్టము గలవారిగా మార్చెను (అ.కా. 9). దేవునియొక్క అమూల్యమైన, శక్తివంతమైన మాటద్వారా మార్పునొందిన సౌందర్య జీవితములను, అట్టి ప్రజలు వారి జీవితములలో దేవుని ఆశీర్వాదములను పొందుచు ఆనందించుటను, ప్రపంచమును తలక్రిందులు చేయు ప్రజలను అపొస్తలుల కార్యముల గ్రంథములో మనము చూడగలము.

## సువార్తకు కాపాడుటకు శక్తి గలదు

మార్పు చెందినవారిని కాపాడవలసిన అవసరత గలదు. విశ్వాసమందు స్థిరులుగ యుండాలంటే యెల్లప్పుడు ఒక సమస్యగనే యుండును. ఆదాము, హవ్వలు దేవుని ముఖాముఖిగా చూచి ఆయనతో మాట్లాడుచుండినప్పటికిని వారు దేవునికి నమ్మకస్థులుగ లేరు. న్యాయాధిపతులు గ్రంథములో దేవుని ప్రజలైనవారు ఆయన తమ్మును పరిపాలించుటకు ఒప్పుకొనక తిరుగబడినవారి గాధలను చూడగలము. సంఘములలో యుండు పరిస్థితులు కూడ యిట్టివే.

విశ్వాసులై యుండియు వారు చేసికొనిన ఒప్పందమునకు నమ్మకస్తులుగ లేని వారితో ఆదిమ సంఘము పనిచేయవలసి వచ్చెను. అననీయ, సప్పీరాలు దేవుని ఆత్మకు విరోధముగ అబద్ధమాడినందున వారు మరణించిరి. మాంత్రికుడైన సీమోనుకు దేవుడు తనను క్షమించునట్లు మారుమనస్సు నొంది ప్రార్థించుమని చెప్పబడెను. కొరింథు, గలతి, రోమా, యింకను తదితర ప్రాంతములలో యున్న సంఘములలో కొంతమంది దేవుని యెడల అవిశ్వాసులుగ యుండిరి.

రక్షించబడిన వారిని కాపాడు నిమిత్తము సంఘములలో ఈ దినములలో సహాయము అవసరము. దేవుని యొక్క శక్తివంతమైన వర్తమానము ద్వారానే మన సహోదరులను దేవుని కొరకు కాపాడ

గలము. బైబిలు గ్రంథము నిన్ను పాపమునుండి కాపాడగలదు. ఈ మాట నిశ్చయము. పాపము నిన్ను ఆ గ్రంథమునుండి దూరము చేయును. "నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను" (కీర్తనలు 119 : 11) అని దావీదు చెప్పుచున్నాడు. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగ సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది (II తిమోతి 3 : 16-17). బెరయ దేశస్థులవలె మనము లేఖనములలోని యదార్థములను తెలిసికొనుటకు ప్రయత్నించుచుండవలెను. వీరు థెస్సలోనీకయలో ఉన్న వారికంటె ఘనులై యుండిరి గనుక ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును సీలయును చెప్పిన సంగతులు ఆలాగున్నవో, లేవో అని ప్రతిదినము లేఖనములు పరిశోధించుచుండిరి (అ.కా. 17:11).

## ఆదరించే శక్తి సువార్తకు గలదు

యేసు ఆరోహణుడైనపుడు అపొస్తలులందరు యేవిధముగ బాధపడిరో అనే విషయాన్ని గూర్చి యెప్పుడైనా నీకు ఆలోచన కలిగినదా? వారి అనిశ్చయమైన భవిష్యత్ ను గూర్చి యెన్నడైనా విచారము కలిగి యుంటిరా? ప్రభువు వారి మధ్యను శారీరకముగ లేని సమయమందు వారి కప్పగింపబడిన కార్యములను సమర్థతతో నిర్వహించగలమా? అనే సందేహము యెన్నడైనా వారిలో కలిగెనా? సమస్తము సక్రమముగా యున్నదనే గొప్ప ఆదరణ పరలోక వార్తాహరులద్వారా వారికి కలిగెను. "గలిలయ మనుష్యులారా, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచుచున్నారు? మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన ఈ యేసే ఏరీతిగా పరలోకమునకు

వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చునని వారితో చెప్పిరి" (అ. కా. 1 : 11). ఈ గొప్ప అభయము వలన అపొస్తలులు యెరూషలేముకు తిరిగి వచ్చి గొప్ప పనిని ప్రారంభించిరి.

పేతురు చెరసాలలో బంధింపబడినపుడు అతడు నెమ్మదితోయుండెను(అ.కా. 12:5-19). దేవునియొక్క శక్తిని, ఆయన యేమి చేయగల శక్తిమంతుడో అనే విషయమును పేతురు బాగుగా ఎరిగి యున్నాడు. ఆశ్చర్యకరమైన రీతిగా పేతురు చెరసాలనుండి ఎంతో కాలము క్రిందటనే విడిపింపబడెను (అ. కా. 5:19). మరల ఆయన తనను చెరసాలనుండి విడిపింపగల శక్తిమంతుడైన దేవుడని పేతురుకు తెలుసు. చెరసాల బంధకములు తన చేతులనుండి ఊడి, దూత తన ప్రక్కన నిలుచుండి లెమ్ము అని ఆజ్ఞాపించుచున్నపుడు పేతురుకు కలిగిన ఆనందానుభూతిని మనము ఊహింపగలము. చెరసాల కావలివారికి తెలియకుండగనే పేతురు చెరసాలనుండి బయటకు నడిపింపబడెను.

కొరింధు పట్టణములో పౌలు ప్రసంగించుచుండగా తగిన ఫలితము లేనందున నిరుత్సాహ పడుటకు ప్రారంభించెను. బహుశ అతడు మరియొక పట్టణమునకు వెళ్ళి బోధింపవలెనని తలంచి యుండెను. అయితే దేవుడు తన దర్శనముద్వారా పౌలును ఆదరించి అభినందించెను. రాత్రివేళ దర్శనమందు ప్రభువు-నీవు భయపడక మాటలాడుము, మౌనముగా నుండకుము, నేను నీకు తోడై యున్నాను, నీకు హాని చేయుటకు నీ మీదికి ఎవడును రాడు; ఈ పట్టణములో నాకు బహు జనమున్నదని" పౌలుతో చెప్పగా ఈ వాగ్దానము పౌలుకు ఎంతో అవసరమైనది. మరొక పదునెనిమిది నెలలు పౌలు అచ్చట యుండి మంచి ఫలితములను తన పరిచర్యకొరకు పొందెను (అపొ. కా. 18:9, 10).

పౌలు యెరూషలేములో బాధింపబడినవుడు ప్రభువు మరల అతనియొద్ద నిలువబడి, "ధైర్యముగా యుండుము, యెరూషలేములో నన్ను గూర్చి నీవేలాగు సాక్ష్యమిచ్చితివో ఆలాగున రోమాలో కూడ సాక్ష్య మీయవలసి యున్నదని" చెప్పెను. తనకు సంభవించ్చ శ్రమ లన్నిటిని గూర్చి బహుశ ఈ విషయమును బట్టియే పౌలు యెన్నడును విచారపడలేదు. అతడు నిత్యము దేవుని మాటలచేత ఆదరింపబడుచుండెను (అపో. కా. 23:11).

మృతుల పునరుత్థానమును గూర్చి పౌలు థెస్సలొనీకయులోని వారికి ఎంతో ఆదరణకరమైన మాటలు వ్రాసెను. "మేము ప్రభువు మాటను బట్టి మీతో చెప్పున దేమనగా, ప్రభువు రాకడవరకు సజీవులమై నిలిచియుండు మనము నిద్రించిన వారికంటె ముందుగా ఆయన సన్నిధి చేరము. ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగి వచ్చును. క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు. ఆమీదట సజీవులమై నిలిచియుండు మనము వారితో కూడ యేకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదా కాలము ప్రభువుతో కూడ నుందుము. కాబట్టి మీరు ఈ మాటలచేత ఒకని నొకడు ఆదరించుకొనుడి (1 థెస్స 4:15-18). దేవుని మాట ప్రకారము సమస్తమును జరుగును. మనకు అవసరమైన సమయమునందు కావలసిన ఆదరణను మనకు ఆయన మాటలు కలుగజేయును.

కాబట్టి మనము ఆ వాక్యమును ప్రేమించుదము, ఆ వాక్యమును నేర్చుకొందము, ఆ వాక్యమును బట్టి జీవించెదము.

—o—

# సమయ దుర్వినియోగం పాపమా ?

మానవ జీవితం అశాశ్వతం, అనిశ్చితం, క్షణభంగురం. పుట్టిన నుంచి గిట్టేవరకు మన జీవనకాలం అతి స్వల్పం. ఈ స్వల్ప కాలంలో మనం ఆత్మీయ పసితనం నుండి సంపూర్ణ క్రైస్తవ్యంలోనికి ఎదగాలి. అంటే మనిషి కాలచక్రంలో అమర్చబడి ఉన్నాడని అర్థం. ఏ కొన్ని క్షణాలు వ్యర్థంగా దొర్లినా ఎంతో పోగొట్టుకొన్నవారమౌతాం. సమయ విలువ గ్రహించక, దాన్ని వ్యర్థం చేసే చివరకు మిగిలేది ఏడ్పు, పండ్లు కొరుకుటే. ఈ సందర్భంగా అపొస్తలుడైన పౌలు ఎఫెసీ క్రైస్తవుల కిచ్చిన హెచ్చరిక గమనార్హం. దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక, సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" (ఎఫెసీ 5 : 15, 16). గతం చేసిన గాయాలకు కట్టు కట్టి, మాన్పి, విడిపడిన వ్యవహారాలను చక్కదిద్ది, తిరుగ ఒక్కటి చేయగల కార్య దక్షత కాలానికి ఉందని తెలియపర్చిన ఉదంతాలనేకం. మచ్చుకు, మార్కు అను మారుపేరుగల యోహాను విషయంలో పౌలు, బర్నబాల విభేదం, ఆపై కాలగమనంలో వివాదాలు విడనాడి జత కూడుట కాలమహిమే (అ.కార్య. 15 : 37-39; 1 కొరింథీ 9:6; కొలస్స 4 : 10, 11; II తిమోతి 4:11). అందుకే కాలం మన భావి భవబంధాల నిర్మాతకుడే కాక, అసలు సిసలైన మధ్యవర్తిగా కూడా భావించతగును.

## జీవనం బుద్బుధప్రాయం

కాల సమయాలను మనం ఉపయోగించు కొనడంలో మన ఖ్యాతి, అపఖ్యాతి ఆధారపడి ఉంటాయి. నీటి బుడగలాంటి మన జీవితం, ఎప్పుడు ఆరిపోతుందో ఎవరికి తెలియదు. అందుకే మనకున్న

సమయంలో, కాలాన్ని సరిచేసుకొని, సద్వినియోగ పర్చు
కోవాలి. మనిషికి సమయం అతి ముఖ్యం. (కీర్తన 90 :
II పేతురు 3 : 8). మనం కడవరి దినాల్లో ఉన్నామని గు
ర్తించాలి. సమయ అంతంలో కొట్టుమిట్టాడుతున్న మనం అ
జాగరూకతతో మన దినములను లెక్కించు కొనుటకు, జ్ఞానయు
క్త హృదయముతో ప్రవర్తించవలసి ఉంది (కీర్తన 90:12). పగలంతట
మన పనులన్నీ సక్రమంగా ముగించుకోగల్గాలి. చీకటిలో ఎవ్వరు
పనిచేయలేం కదా! (యోహాను 9:4). ఈ తలంపులను క్రోడీకరిస్తు
కీర్తనల గ్రంథకర్త అంటారు. "...యెహోవా, నా అంతము ఎట్లుండు
నది, నా దినముల ప్రమాణము ఎంతైనది నాకు తెలుపుము నా
ఆయువు ఎంత స్వల్పమైనదో నేను తెలిసికొనగోరు చున్నాను
(కీర్తన 39:4).

## సోమరితనం దుర్గుణం

బద్ధకం, సోమరితనం క్రైస్తవ్యానికి బద్ధ విరోధం. బద్ధకస్థులన
సోమరులను దేవుని వాక్యం ఖండిస్తుందికూడా: పనిపాటలు చేయ
ఊరకనే సమయాన్ని వ్యర్థం చేసేవారిని క్రీస్తుయేసు గద్దించిన సందర్భ
చూడగలం. "...ఇక్కడ దినమంతయు మీరెందుకు ఊరకనే నిలి
యున్నారని..." (మత్తయి 20:6). పని చేయాలి, ఫలితం ఆశించాలి
పని చేయనివాడు పస్తుపడి ఉంటాడు (సామెతలు 19 : 15). బద్ధక
సోమరితనం మనుష్యుని పలు అనుచిత ప్రవర్తనలకు గురిచేసి చివర
అభాసుపాలు చేస్తుంది. "వారు ఇంటింట తిరుగులాడుచు, బద్ధకురాండ్ర
గుటకు మాత్రమే గాక, ఆడరాని మాటలాడుచు, వదరుబోతులును
పరులజోలికి పోవువారు నగుటకు నేర్చుకొందురు" (1 తిమోతి 5:13)
జ్ఞానియైన సొలోమోను పనిదొంగలకు, పనితనము ప్రదర్శించి ప్రఖ్యాతి
నొందిన నుడివిన సందర్భం గమనించగలం. బద్ధకస్థులను, సోమరులను

...వ్వరిసూ, "సోమరీ, చీమలయొద్దకు వెళ్ళుము వాటి నడతలు కని ...జ్ఞానము తెచ్చుకొనుము" (సామెతలు 6:6). పనిలో ప్రావీణ్యత ...వే వారిని పొగడుచూ "తన పనిలో నిపుణత గల వారిని చూచి ...! అల్పులైనవారి యెదుట కాదు వాడు రాజుల యెదుటనే ...చును" (సామెతలు 22:29) అని చెప్పాడు.

## గురియొద్దకు పరుగెత్తాలి

ఈనాడు మనలో అనేకులు ఉబుసుపోక, డబ్బులు ఖర్చు చేసి, ...కబారు సాహిత్యాన్ని చదవడంలో, గంటల తరబడి వినోద ...త్రమాలు తిలకించడంలో సమయాన్ని దుర్వినియోగం చేస్తు ...రు. సరదాలు, కాలక్షేపాలు మనిషి గుణశీలాలను కృంగదీస్తాయి ...పు, గుణవర్ని ఏమాత్రం మేలు చేయవు. "ప్రతి విధమైన కీడునకు ...రముగా ఉండుడి" (1 థెస్స 5:22). గతాన్ని మరచి సమయంతో ...నం ముందుకు సాగాలే తప్ప, గత జీవిత గాయాలు నెమరువేసి ...ంటూ, పాత అనుభవాలను పదేపదే మననం చేసికొంటూ ప్రశస్థ ...న మన సమయాన్ని పాడుచేసుకోరాదు. కొందరైతే అతి నిద్రలో ...మయాన్ని వ్యర్థం చేస్తుంటారు. మరి కొందరు మన ఆధీనంలో లేని ...విష్యత్తును తలచుకుంటూ ఊహాగానాల్లో జీవిస్తుంటారు.

ఇది హెచ్చరిక సమయం, మేల్కొని మేను విదిల్చి సమ ...న్ని సద్వినియోగం చేసుకుంటూ, క్రీస్తులో ఎదగాల్సిన సమయ ...ని గుర్తుంచుకోవాలి. "...వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటి ...కై వేగిరపడుచూ, క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపు ...కు కలుగు బహుమానమును పొందవలెనని, గురి యొద్దకే పరుగెత్తు ...న్నాను" (ఫిలిప్పీ 3:13, 14).

ఆర్. ఛెఖెసాంగ్, నాగాలాండ్.

—o—

# పరలోకమా లేక నరకమా ?

## ( Heaven or Hell ? )

ప్రతి దినమూ మానవు లందరూ వారివారి యొక్క క్రియల
బట్టి నిత్య జీవానందము లేక నిత్య నాశనము, నిత్య శిక్షను పొంద
వారై యున్నారు. కాని తమ అనుదిన జీవితములో ఇట్టి విషయమున
ప్రాధాన్యత నిచ్చుటకు మానవుడు తీరిక, ఆలోచన, గుర్తింపు గ
యున్నాడు. ఇట్టి ప్రాముఖ్య విషయమును గూర్చి ఆలోచించుట
చాల సమయమున్నది యని మానవుడు తలంచుచున్నాడు.

అయితే ప్రభువైన యేసు ఈవిధంగా చెప్పుచున్నారు. వీ
నిత్య శిక్షకును, నీతిమంతులు నిత్య జీవమునకును పోవుదురు (మత్త
25:46). మానవుడు ఈలోక యాత్రను ముగించిన తరువాత నిత్య
జీవించుటకు నివాస మేర్పరచుకొను స్థలమును ఎంచుకొనవ
యున్నది. అది పరలోకము లేక నరకము. మన ఆత్మ దాని గ
మును చేరుసరికి మనము ఎంచుకొనిన నిత్యనివాసము నుండి తప్పిం
కొనలేము. నశించిపోయిన ఆత్మను తిరిగి రప్పించలేము. రక్షించబ
ఆత్మ యొక్క ఆనందము సంతోషములకు అంతము లేదు.

దేవుని నగరమైన (పరలోకము) నిత్య నివాసము
యుండిన విమోచింపబడిన వారికి దేవుడనుగ్రహించిన దీవెనలై
నెమ్మది, విశ్రాంతి - వీటిని గూర్చి వర్ణించుటకు మానవుని జ్ఞాన
సరిపోదు. నిత్యజీవములో దేవునితో కలసి వారు అనుభవించుచుం
పరలోకానందము ప్రతి వారిని నిత్యజీవమును గూర్చిన మహి
కరములైన వాగ్దానములను గూర్చి ఉత్సాహపరచి వారికి ప్రే
కలిగించును. ఈ వాగ్దానములను మానవుడు ఆశించుచు ఈ భూమి
జీవించినంత కాలము దేవుని యెడల విశ్వాసము కలిగి పరలో

నివాసము యదార్థమని, అది నిత్యమైనదని గ్రహింపు కలిగి దానిలో ప్రవేశించుటకు ఉద్దేశము కలిగి యుండవలెను.

"ఆయన వారి కన్నుల ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను, ఏడ్పైనను, వేదనయైనను ఇక ఉండదు; మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములో నుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" (ప్రకటన 21 : 4). ఎవరియందైతే దేవుడు ఆనందించునో అట్టివారికి నిత్యజీవము సమృద్ధిగా కలుగును. దీని విషయమైన గ్రహింపు కలిగినవారు అట్టి సమృద్ధియైన నిత్యజీవములో యుండవలెనని ఆశించుదురు. "అనేకులు తూర్పు నుండియు, పడమటి నుండియు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను, పరలోక రాజ్యమందు కూర్చుందురు" (మత్తయి 8:11).

పరలోకమున్నట్లు గాక నరకము కూడ యున్నది. క్రీస్తు ప్రభువు నరకమునుగూర్చి ఈ సత్యము చెప్పెను. నరకమనునది శిక్ష ననుభవించుచు నిత్యము జీవించు స్థలము. వీరు నిత్యశిక్షకును, నీతిమంతులు నిత్యజీవమునకును పోవుదురు (మత్తయి 25:46). నీవు రెండు చేతులు కలిగి నరకములోని ఆరని అగ్నిలోనికి పోవుటకంటె అంగహీనుడవై జీవములో ప్రవేశించుట మేలు (మత్తయి 9 : 44).

భయము, వేదన, దుఃఖము, తీర్పు - ఇవన్నియు నిత్యనాశనమునకు పోవు వారికి కలుగును. నిత్యనాశనమునకు పోవు వారిని చూచి మీరట్టి నిత్యశిక్షను యేలాగు తప్పించుకొందురు! "సర్పములారా, సర్ప సంతానమా నరక శిక్షను యేలాగు తప్పించుకొందురని" దేవుడడుగుచున్నాడు (మత్తయి 23 : 33). పరలోకము నిలుచునంత కాలము నరకము కూడ నిలుచును. ఇటువంటి స్థలము నిత్య నివాసముగ ఎంచుకొనుట ఎంత భయంకరము!

నిత్య నాశనమునకు పోవువారు, వారి జీవితరంగములో ఓడి పోయినవారు అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగ జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము (1 కొరింథీ 15:57). క్రీస్తుకు వేరుగయుండి ఆ పందెపు రంగములో జయము పొందలేము. ఎవరైతే దేవుని యెదుట బాధ్యత కలిగి ఆయన కట్టడలననుసరించి జీవించెదరో వారు మాత్రమే ఆయన కృపచేత నరక శిక్షను తప్పించుకొని పరలోకానందమును, పరలోక దీవెనలను పొందుదురు.

ప్రియ చదువరీ, ప్రతి మానవుడు, అందరూ, అంతటను తమ జీవిత అంతము వచ్చుసరికి పరలోకమునకు గాని, లేక నరకములోనికి గాని పోవుదురు. దానిని ఎంచుకొనుట నీ పని.

—చార్ల్స్ కాబ్

—o—

## ప్రభురాత్రి భోజనము

ప్రభువు బల్లను సమీపించుటనుగూర్చి దేవుని రాజ్యములో నున్న మనము వాక్యానుసారముగ దానిని జరిగించుచున్నామని అతిశయ పడుదుము. అయినను కొన్ని సంఘములలో ఒకటిరెండు పొరబాట్లు చోటు చేసుకొన్నట్లు గమనింపనగును.

“ప్రభురాత్రి భోజన సహవాసమును పరిమితము చేయుట (closed communion) : కొన్ని సిద్ధాంతములకు కట్టుబడిన సంఘములు ప్రభురాత్రి భోజన సదుపాయమును వారి సంఘ సభ్యులకు మాత్రమే పరిమితముచేసి యితర మతశాఖలవారు ఆ సహవాసము నాశించినను వారిని దూరపర్చుట జరుగుచున్నది. దీనికి వాక్యాధారము లేదు.

యేసుప్రభువు పస్కా భోజనమైన మీదట (లూకా 22:7-8) ప్రభురాత్రి) భోజనమును ప్రారంభించినాడు (లూకా 22:19-20). ఆ పద్ధతినే

కొరింథి సంఘ సభ్యులు కూడ అవలంభించిరి. ఆ సంఘములో కల వారికి లేనివారికి భిన్నాభిప్రాయము లున్నను ఈ సహవాసములో విశ్వాసు లందరు పాల్గొనిరి (1 కొరి 11వ అధ్యా).

రొట్టె విరుచుటలో పాల్గొనువాడు దాని యోగ్యముగా ఆచరించునట్లు తన్ను తాను పరీక్షించుకొనవలెను (1 కొరి 11:27-28). యోగ్యత అయినను, అయోగ్యత అయినను పాల్గొనువానిదే బాధ్యత (29 వచ) కనుక దానిలో పాల్గొనుటకు ఆశించినవారిని దూరపర్చుట మన పని కాదు.

2). యోహాను 6:53-56 : ప్రభువు బల్లను సమీపించునప్పుడు ఈ వాక్య భాగమును చదువుట కొన్ని సంఘములలో పరిపాటి. అది క్రీస్తు సంఘములలో కూడ జరుగుట గమనార్హం.

1 కొరి 11 : 23-31 లో రొట్టెను విరుచుటకు గల కారణము లివ్వబడినవి (a) ఆయన మరణమును, బలియాగము చేయబడిన శరీరమును పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడిన నిబంధన రక్తమును జ్ఞాపకము చేసుకొనుట (b) ఆయన శరీర రక్తములకు సూచనగా యున్న రొట్టె ద్రాక్షారసములలో పాల్గొనుట ద్వారా ఆయన రాకవరకు ఆయన మరణమును ప్రచురించుట.

అయితే యోహా 6 : 53-56 లో యేసుయొక్క మాటల సందర్భము వేరు. ప్రభువు జీవపు రొట్టెను గూర్చి మాట్లాడు చున్నాడు. రొట్టెలు భుజించి తృప్తి పడిన జనసమూహముతో (6 : 3-13) ఆయన క్షయమైన ఆహారము కొరకు కాక అక్షయమైన ఆహారము కొరకు కష్టపడుమనియు ఆయనే పరలోకమునుండి దిగివచ్చిన జీవాహారమనియు నా శరీరమును తిని నా రక్తమును త్రాగువాడే నిత్యజీవము కలవాడనియు వారికి బోధించెను.

పురాతన కాలములో బలులను దేవుండ్లకు అర్పించి, బలిపశువు యొక్క మాంసమును తిని దాని రక్తమును త్రాగుట సామాన్య విషయము. బలియాగ సమయమున వారి దేవుణ్ణి అతిథిగా ఆహ్వానించి వాని విగ్రహమును వారి యెదుట నుంచుకొని బలిపశువు యొక్క శ్రేష్ఠమైన భాగములను రక్తముతో పాటు వానికి అర్పింతురు. ఆ దేవుడు బలిపశువు యొక్క ఆ శ్రేష్ఠమైన భాగములలోనికి రక్తము లోనికి ప్రవేశించునని వారి నమ్మకము అప్పుడు ఆరాధికులు అర్పింపబడిన బలిపశువు మాంసమును తిని రక్తమును త్రాగి మేము దేవుణ్ణి భుజించినామనియు, దేవునితో నింపబడినామనియు చెప్పుదురు. పై వాక్యములలో (యోహా 6.53-56) నిమిడియున్న భావమేమి?

యేసుయొక్క మనుష్యత్వము, దైవత్వము సంపూర్ణముగా మన హృదయ అంతరంగములోనికి గ్రహింపబడుట మాత్రమే కాక మన రక్తమాంసములలోని ప్రతి అణువులో నొక భాగమై యుండవలెనని యోహాను వ్రాయుచున్నాడు. క్రీస్తు మనుష్యత్వమును తనపైని వేసుకొని మానవ పరిస్థితుల నెదుర్కొనుచు, మానవ సమస్యలలోని వేదనలతో పోరాడుచు మానవ బాంధవ్యమును స్థిరపర్చుకొని పాపరహితముగా శరీరమును భద్రపర్చుకొనినాడు. క్రీస్తు మనుష్యత్వమును ధరించి దానిని దైవత్వముగా మార్చినాడని గ్రీకు ఆర్థోడాక్సు సంఘము వారు నమ్మిరి. మీ మనుష్యత్వము మహిమగల నా మనుష్యత్వములోనికి అనగా పాపరహిత మనుష్యత్వములోనికి మారునట్లు నా శరీరమును తినుడని ప్రభువు చెప్పుచున్నట్లు అలంకార రీతిగా యోహాను వ్రాయుచున్నాడు.

రక్తము ప్రాణమని రక్తముతో నున్న మాంసమును యూదులు భుజించరు (ఆది. కా. 9:4). అయితే యేసు నా రక్తమును

(ప్రాణము) త్రాగవలెనని చెప్పుచున్నాడు. అనగా మీలోని ప్రతి రక్తనాళములోనికి నా పవిత్ర రక్తము ప్రసరించవలెను. అనగా మీ రక్తమున్న స్థానములో నా రక్త ముండవలెను. మీ జీవము నా జీవముగా మారవలెను కనుక నిత్యజీవముననుభవించుటకు మనుష్యత్వము లోను దైవత్వములోను ఆయన సారూప్యములోనికిని (రోమా 8 : 29). ఆయన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత (ఎఫెసి 4 : 11-12) కును మారుటయే ఆయన శరీరమును తినుట. ఆయన రక్తమును త్రాగుట యని గ్రహింపవలెను. అందువలననే "జీవాహారమును నేనే" అని ప్రభువు చెప్పుచున్నాడు.

ఇట్టి సంపూర్ణతకు పెరిగిన పౌలు "...... ఇక జీవించు వాడను నేను కాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు" అని చెప్పుచున్నాడు. మన ఆశయ మేది? క్రీస్తు పరిపూర్ణతకు పెరుటయే కదా?

—థామస్ ప్రేమానందం, కాకినాడ.

---

# యోసేపు

—పాల్ కూటం, గొల్లపల్లి.

"ఆ గోత్ర కర్తలు మత్సరపడి యోసేపును ఐగుప్తులోనికి పోవుటకు అమ్మివేసిరి గాని దేవుడతనికి తోడై యుండి అతని శ్రమ లన్నిటిలోనుండి తప్పించి, దయను జ్ఞానమును ఐగుప్తు రాజైన ఫరో యెదుట అతనికి అనుగ్రహించి నందున ఫరో ఐగుప్తుకును తన ఇంటి కంతటికిని అతనిని అధిపతిగా నియమించెను" (అ. కార్య. 7:9-10).

## సహోదరులమధ్య యోసేపు

బాల్యమునుండి దేవునియందు భయభక్తులు కలిగి జీవిస్తున్న

వాడు యోసేపు. దేవుని కృప అతనికి తోడై యున్నందున ఆశ్చర్యకరమగు తన జీవిత భవిష్యత్తును స్వప్నముల ద్వారా దేవుడతనికి బయలుపర్చు చుండువాడు. ఆ విషయము తెలిసిన తన కుటుంబ సభ్యులు విశేషముగా తన సహోదరులు "అతనిమీద పగ పట్టిరి". నిరపరాధియైన యోసేపుమీద, తన తండ్రి కుమారులు "మరింత పగ పట్టిరి". ఈ రీతిగా అతని సహోదరులు "అతని యందు అసూయ పడిరి" (ఆ.కాం. 37వ అధ్యా). యోసేపు సహోదరులకు అసూయవలన పుట్టిన ద్వేషము, పగ వారిలో ముదిరిపోయి అతని చంపవలెనన్నంత కక్ష వారి హృదయాల్లో గూడు అల్లుకొన్నది. ఇక ప్రాణం నీయ తలపెట్టి తపబడుచుండగా దేవుడతనికి తోడై యున్నందున మరణము తప్పి విదేశీయులకు అమ్మబడెను.

## విదేశీయుల యింట యోసేపు

ఐగుప్తు రాజైన ఫరోయొక్క రాజ సంరక్షక సేనాధిపతియైన పోతీఫరు ఇంట గృహ పరిచారకుడుగా జీవనము గడుపుచున్నాడు యోసేపు. "యెహోవా అతనికి తోడై యుండెననియు అతడు చేసిన దంతయు అతని చేతిలో యెహోవా సఫలము చేసెననియు అతని యజమానుడు చూచినపుడు, యోసేపుమీద అతనికి కటాక్షము కలిగెను. గనుక అతనియొద్ద పరిచర్య చేయువాడాయెను. మరియు అతడు తన ఇంటిమీద విచారణ కర్తగా అతని నియమించి తనకు కలిగిన దంతయు అతని చేతి కప్పగించెను". "యెహోవా యోసేపు నిమిత్తము ఆ ఐగుప్తీయుని ఇంటిని ఆశీర్వదించెను. యెహోవా ఆశీర్వాదము ఇంటిలోనేమి పొలములోనేమి అతనికి కలిగిన సమస్తముమీదను ఉండెను". "అతడు తనకు కలిగినదంతయు యోసేపు చేతి కప్పగించి తాను ఆహారము తినుట తప్ప తనకు ఏమి ఉన్నదో లేదో విచారించినవాడు కాడు".

"యోసేపు రూపవంతుడును సుందరుడునై యుండెను". "అటు తరువాత అతని (యోసేపు) యజమాని భార్య యోసేపుమీద కన్ను వేసి - తనతో శయనించుమని చెప్పెను". "అయితే అతడు ఒప్పక పోతీఫరు భార్యయొక్క వాంఛను తిరస్కరించి నేనెట్లు ఇంత ఘోరమైన దుష్కార్యము చేసి దేవునికి విరోధముగా పాపము కట్టుకొందును? అని తన యజమాని భార్యతో అనెను. దినదినము ఆమె యోసేపును శోధించుచు వచ్చినను యోసేపు ఒప్పకపోవుట చూచిన కామాంధురాలైన ఆమె ఒక రోజు ఎవరూలేని సమయాన్న యోసేపు పై వస్త్రము లాగుకొని తన ఇంటి మనుష్యులను పిలచి, "చూడుడి, అతడు మనలను ఎగతాళి చేయుటకు ఒక హెబ్రీయుని మనయొద్దకు తెచ్చియున్నాడు. నాతో శయనింపవలెనని వీడు నాయొద్దకురాగా నేను పెద్ద కేక వేసితిని, నేను బిగ్గరగా కేక వేయుట వాడు విని నా దగ్గర తన వస్త్రమును విడిచిపెట్టి తప్పించుకొని బయటికి పారిపోయెనని వారితో చెప్పి, అతని యజమానుడు ఇంటికి వచ్చువరకు అతని వస్త్రము తనయొద్ద ఉంచుకొనెను". ఈ వార్త వినిన ఆమె భర్త పోతీఫరు "కోపముతో మండిపడి" రాజు ఖైదీలు బంధింపబడు చెరసాలలో అతని వేయించెను. ఆహా! యెంతటి విచారము? లోకము ఎంత గడ్డిది?

నీతిమంతుడని నిర్హేతుకంగా నిందలుపాలైనాడు, అంతటితో ఆగక కారాగార శిక్షకు గురైనాడు. కామాంధురాలు దుర్నీతితో నిండి, నీతిమంతుని వంచించ నెంచిన వ్యభిచారిణి తన అధికారముతో అసూయపరులను నమ్మించి తానొక ఇల్లాలినన్నట్లు కనబరచుకొని ఒక నీతిమంతుని, దైవ భయముతో బ్రతికే భక్తుని, నమ్మకమైన పవిత్రతగల పొరుగు వానిని పలువురిలో పరువు తీసి చెరలో పెట్టిం

చెను. "మామీద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలుకునపుడు మీరు ధన్యులు" సత్యవర్తనుడు చెరలోనా? అయినను అతడు ధన్యుడే.

శరీరేచ్ఛానుసారు రాలైన అశ్రిమ ప్రివర్తనపరురాలుకు సుఖజీవితమా? ఇది దేవునితో వైరము ఇది చెల్లదు. వేచి చూతము. పోతీఫరు సంస్థానములోని సిబ్బంది యోసేపు నిజాయితీ బ్రతుకను చూస్తూ అసూయ చెందుచున్న ఐగుప్తు సమాజం, హెబ్రీయుడింతటి ఉన్నత స్థానాన్ని చేరుకొనుట ఏమి? ఇతనిని ఎట్లు ఎవుడు కూల ద్రోయగలమా అని ఆలోచించే వంచకులు, ఒక్క సారి నవ్వు కున్నారు. పరస్పరం హెచ్చరించుకున్నారు, దేశ విదేశాల్లో చాటు కన్నారు. యోసేపు బ్రతుకును అల్లరిపాలు చేయుట వారికి ఆనందం, పరజాతీయుని (హెబ్రీయుని) పరువు పాడుచేయుట ఐగుప్తీయులకు అహ్లాదకరము.

పోతీఫరు భార్యా ఆమె అనుచరులు హెబ్రీయునిపై మోపిన నింద ప్రచారం జయించిందనుకున్నారు. అవును. "చెడునడవడిగలవాడు దోషపు మాటలు వినును నాలుక హానికరమైన మాటలు పలుకు చుండగా అబద్ధికుడు చెవియొగ్గును" (సామె 17:4).

## చెరసాలలో యోసేపు

హెబ్రీజాతీయుడైన యోసేపు "చెరసాలలో ఉండెను" "అయితే యెహోవా యోసేపునకు తోడైయుండి, అతని యందు కనికరపడి అతనిమీద ఆ చెరసాలయొక్క అధిపతికి కటాక్షము కలుగునట్లు చేసెను". "చెరసాల అధిపతి ఆ చెరసాలలోనున్న ఖైదీల నందరిని యోసేపు చేతి కప్పగించెను. వారక్కడ ఏమి చేసిరో అదంతయు అతడే చేయించువాడు......అతడు చేయునదంతయు యెహోవా సఫలమగు నట్లు చేసెను" (ఆ.కాం. 39:1-23).

## ఇరుకులో విశాలత

అవును యోసేపు యథార్థవర్తనుడు, నిర్దోషి. చెరలో సహో
న్నత స్థానం. అంతటితో ఆగక చెరసాల అతనిని తనలో ఇముడ్చు
న లేకపోయింది (ఆ.కాం. 42 అ॥ చదవండి).

హంతకుల నిలయంలో ఆదర్శ యువకుడు యోసేపును కాను
మ్మిన దేవుడు, తన సత్యప్రవర్తనను చూస్తున్న దేవుడు ఎంతకాలం
లో ఉంచును? అదిగో పిలుపు వినండి! అదిగో విడుదల చూడండి!!
రో యోసేపును పిలువనంపెను. కాబట్టి చెరసాలలోనుండి అతని
రగా రప్పించిరి". అతడు క్షౌరము చేయించుకొని మంచి బట్టలు
ట్టుకొని ఫరో యొద్దకు వచ్చెను".

## రాజైన ఫరో యొద్ద యోసేపు

ఫరో - "ఇతని (యోసేపు) వలె దేవుని ఆత్మగల మనుష్యుని
నగలమా?" "నీవలె వివేకజ్ఞానము గలవా రెవరునూ లేరు".
వు నా యింటికి అధికారివై యుండవలెను, నా ప్రజలందరు నీకు
ధేయులై యుందురు. సింహాసన విషయములో మాత్రమే నేను
ంటె పైవాడనై యుందునని యోసేపుతో చెప్పెను...". "మరియు
రో తన చేతనున్న ఉంగరము తీసి యోసేపు చేతికి పెట్టి సన్నపు
రబట్టలు అతనికి తొడిగించి, అతని మెడకు బంగారు గొలుసు వేసి,
న రెండవ రథము మీద అతని ఎక్కించెను. అప్పుడు వందనము
యుడని అతని ముందర జనులు కేకలు వేసిరి" (ఆది.కాం. 41 అధ్యా).

ఆహా దేవునియందు భయభక్తులు కలిగి ఆయన త్రోవలయందు
డచువారికి ఆయన కృపామహదైశ్వర్యము ఎంత నిశ్చయముగా
నై యుండెను!

ఫరోయొక్క ఉద్యోగియైన సేనాధిపతి ఇల్లంతటిలో నమ్మ
కముగా జీవించిన యోసేపు ఆ యింటినుండి కటకటాలకు తంత్ర
ముతో త్రోసివేయబడినను, ఆశ్చర్యరీతిలో అంతకంటె అత్యధి
స్థానాన్ని అనగా ఐగుప్తు దేశానికే మకుటములేని మహారాజుగా
హెచ్చింపబడెను.

ఓ, పోతీఫరు పత్ని! ఆమె లాలనలతో వశపర్చుకొన్న ఆమె
అనుచరులారా! మీ అక్రమ అపవాదులు, మీ జాతి బేధ జాడ్యపు
జిడ్డు, హెబ్రీయుడైన యోసేపును హతమార్చగలవా? ఐగుప్తు చెర
సాల అతని బంధించగలదా?

ఒకప్పుడు పోతీఫరు ఇంటిలో దాసుడుగా ఉన్న యోసేపు
చేతిక్రిందకి ఇపుడు పోతీఫరు ఇల్లంతా దాస్యమునకు లోబడి ఉండ
వలసి వచ్చెను. అవును నీతి నిమిత్తం హింసించబడిన యోసేపు, తన
మీాద అబద్ధముగా చెడ్డమాటలెల్ల పలికినపుడు సహించిన యోసేపు,
తన దేవుని మాటలలో నిలకడగా నిలిచిన యోసేపు, దేవుడు వాగ్దా
నము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని నమ్మిన హెబ్రీయు
డైన యోసేపు, శ్రమలయందు ఓర్పుతో ప్రార్థనయందు పట్టుదల
గలిగిన యోసేపు తాను ఊహించిన దానికంటె, అడిగిన దానికంటె
అత్యధికంగా పొంది ఐగుప్తు రాజ్యమంతటిలో అత్యధికమైన ఉన్నత
స్థానములో నిలిచెను.

నిజమే తగిన కాలమందు హెచ్చింపబడునట్లు దేవుని బలిష్ఠ
మైన చేతిక్రింద అణిగి మణిగి ఉండుట ఎంత ధన్యత? [సశేషం

# సంక్షిప్త వార్తలు

అక్టోబరు నెల సువార్తికుల సదస్సు మరియు సువార్త కూటము 7వ తేదీన ముంగంతలో జరిగెను. సుమారు 120 మంది సువార్తికుల సమక్షంలో "క్రైస్తవులు ఆరాధింపవలసిన దినం ఆదివారమా ? లేక శనివారమా ?" అను అంశము చర్చింపబడెను.

ఉదయం ప్రారంభమైన సమావేశమునకు సోదరులు D. చిరంజీవిగారు (బండార్లంక) అధ్యక్షత వహించగా సోదరులు N. ఏలియారు (దేవగుప్తం) చర్చను ప్రారంభించిరి. "దేవుడైన యెహోవా హోరేబులో ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధన యందలి 10 ఆజ్ఞలలో విశ్రాంతి దినము ఆచరింపవలెననునది ఒక ఆజ్ఞ. ఈ నిబంధన మన పితరులతో కాదు. "నేడు ఇక్కడ సజీవులమై నిలిచియున్న మనతోనే ఈ నిబంధన చేసెను" (ద్వితీ 5:2-3) అని మోషే ఇశ్రాయేలీయులకు స్పష్టముగ తెలియజేసెను అని చెప్పిరి.

అమెరికానుండి వచ్చిన రస్సెల్ బెల్‌గారు మాటలాడుచు హోరేబులో ఇశ్రాయేలీయుల కివ్వబడిన విధిరూపకమైన ఆజ్ఞలు గల ధర్మశాస్త్రము తన శరీరమందు (క్రీస్తు) కొట్టివేయుటచేత అది క్రైస్తవులకు అమలులో నున్న చట్టము కాదని, విశ్రాంతి దినమును యూదులు ఆచరించిరని, క్రీస్తు ప్రభువుకూడ ధర్మశాస్త్రమును నెరవేర్చుటకొరకు నేను వచ్చితినని చెప్పెను (ఎఫెసీ 2:14, కొలస్స 2:14; మత్త 5:17). సిలువకు ధర్మశాస్త్రము మేకులతో కొట్టబడువరకు అది అమల్లో నున్నదని, క్రీస్తు మరణ శాశనమైన క్రొత్త నిబంధన ఆయన మరణానంతరము అమలులోనికి వచ్చెనని చెప్పిరి. కు కొందరు కొన్ని ధర్మశాస్త్ర విధులను మరికొన్ని క్రొత్త నిబంధన ఆజ్ఞలను కలిపి క్రైస్తవులు వీటికి విధేయులై యుండాలని

బోధించుచున్నారు. ఈ ప్రయత్నంలోనే విశ్రాంతి దినమును క్రొ
నిబంధన ఆరాధన యొద్దకు కొందరు తీసుకొని వచ్చిరి. ఇట్టివా
కొరకే హెబ్రీ పత్రిక వ్రాయబడింది. పౌలు అనేకసార్లు ఈ విష
యమై ఖచ్చితమైన హెచ్చరికలు చేసెను. క్రైస్తవులకు శనివారము
ఆరాధించే దినము కాదని" చెప్పిరి.

మధ్యాహ్న సమావేశమునకు సోదరులు వడ్డి చిన్నయ్యగారు
(కవలి) అధ్యక్షత వహించగా సోదరులు పాల్ గూటంగారు, సోదరులు
జాషువా గూటంగారు, సోదరులు రస్సెల్ బెల్‌గారు ఈ అంశముపై
చక్కని సందేశ మందించిరి. సోదరులు పాల్ గూటంగారు మాట
లాడుచు "క్రీస్తు బుధవారం చనిపోయి శనివారం మృతులలోనుండి
లేచెనని ఋజువు చేయుటకు కొందరు సంఖ్యల గారడీ చేయుచు
న్నారు. లేఖనములే వీరి అబద్ధ బోధను ఖండించుచున్నవి. క్రీస్తు చని
పోయిన దినము సిద్ధపరచు దినము అనగా విశ్రాంతి దినమునకు
పూర్వ దినము (మార్కు 15:42) అంటే శుక్రవారము. ఆ దినమున
సాయంకాలమైనప్పుడు అరిమతయియ యోసేపు తెగించి, పిలాతు
నొద్దకు వెళ్ళి యేసు దేహమును (తన కిమ్మని) యడిగెను (మార్కు
15:43). "ఆదివారము తెల్లవారినప్పుడు యేసు లేచి" (మార్కు
16:9) అని వ్రాయబడి యున్న లేఖనమును చదువుచూ శనివారము
క్రీస్తు లేచెనని ఋజువు చేయ ప్రయత్నించువారు బైబిలు బోధను
విశ్వసించుట లేదు" అని చెప్పిరి.

సోదరులు జాషువా గూటంగారు మాటలాడుచు ఇశ్రాయేలీ
యులకు విశ్రాంతి దినము ఆచరింపవలెనని యెహోవా ఆజ్ఞాపించుటకు
కారణాన్ని లేఖనాలనుండి అందించిరి. "నీవు ఐగుప్తు దేశమందు
దాసుడవై యున్నప్పుడు నీ దేవుడైన యెహోవా బాహుబలము

చేతను చాచిన చేతి చేతను నిన్ను అక్కడినుండి రప్పించెనని జ్ఞాపకము చేసికొనుము. అందుచేతను విశ్రాంతి దినము నాచరింపవలెనని నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించెను" (ద్వితీ 5:15). విశ్రాంతి దినము నాచరింపవలసిన ఆజ్ఞ క్రైస్తవుల కివ్వబడలేదు.

ఈ అంశముపై అ.కా. 20:7 మంచి సందేశ మందించుచున్నది. "ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు" అని వ్రాయబడింది. ఆదివారమున కానుక లివ్వవలెనని 1 కొరింథీ 16:2 బోధించుచున్నది. ఆదివారమున క్రీస్తు మృతులలో నుండి లేచెను. ఆదివారమున సంఘము స్థాపింపబడెను (అ.కా. 2 అధ్యా). ఆదివారమున పరిశుద్ధాత్ముడు వాగ్దాన ప్రకారము అపొస్తలుల మీదికి వచ్చెను. ఆదివారమున పేతురు మొట్టమొదట సువార్త ప్రకటించగా 3000 మంది బాప్తిస్మము పొందిరి. ఆదివారమున ఆదిమ సంఘము కూడుకొనెను. ఆదివారము నేడు క్రైస్తవులు ఆరాధింపవలసిన దినము.

సోదరులు రస్సెల్ బెల్‌గారు మాటలాడుచు పోపులు విశ్రాంతి దినమును ఆదివారముగ మార్చిరను వాదన నిరాధారమైనదని చెప్పిరి. ఎల్లెన్ వైట్‌గారు సెవెంత్ డే ఎడ్వెంటిస్టు సంఘ స్థాపకులని చెప్పిరి. విశ్రాంతి దినము నేడు ఆచరింపగలిగేవా రెవరును లేరు. విశ్రాంతి దినమున కట్టెలు ఏరుచున్న వానిని పాళెము వెలుపలికి తీసికొనిపోయి రాళ్ళతో వాని చావగొట్టిరి (సంఖ్యా 15 : 32-36). ఆధారమైన ఆజ్ఞలు ప్రభువు మేకులతో సిలువకు కొట్టబడుటద్వారా సిలువమీద నుండి తీసివేసి మనలను స్వతంత్రులనుగా చేసెను. శనివారం బోధకుల ముసుగు ఇంకా తొలగింపబడలేదు (II కొరింథీ : 14).

సాయంకాలం గొప్ప సువార్త దండయాత్ర జరిగెను. 4 గు
క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. రాత్రి కూటమునకు సోదరు
పాల్ కూటంగారు అధ్యక్షత వహించగా సోదరులు D. ఎలీషాగా
(మొగల్తూరు), E.K.V. ప్రసాదరావుగారు గొప్ప సువార్త సం
మందించిరి. సోదరులు Ch. జాన్ బాబుగారు జీన్ కాన్వెంట్ స్కూ
బిల్డింగ్‌లో కార్యక్రమములు చక్కగా నిర్వహింపబడుటకు అవ
మైన ఏర్పాట్లు గావించిరి. నవంబరు నెల సువార్తికుల సదస్సు 30
తేదీన చెయ్యేరులో జరుగును. అందరూ ఆహ్వానితులే.

---


*From*
**SATYA WAKKU**
**P.O. Box 80**
KAKINADA 533 001


No.

To ..............................................
..............................................
..............................................
..............................................